RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 17 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 171 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



యాక్ట్ ఈస్ట్ పాలసీకి ప్రాధాన్యం

- ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు మనీలాకు ప్రధాని మోదీ
- భారత్-ఆసియాన్ సంబంధాల బలోపేతమే లక్ష్యం..
- నేడు రెండు కీలక అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొననున్న మోదీ
- మనీలాలో ప్రదాని మోదీకు ఘన స్వాగతం

తనఖా పెట్టిన ఇళ్ల పట్టాలు వెనక్కి!

- ఏడులక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- పట్టాలు, పొజిషన్ ధ్రువపత్రాలు తిరిగి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
- ఉమ్మడి రాష్ట్రంలో అమలైన పథకాల లబ్ధిదారులకు ఊరట
- అసలు పట్టాలు, పొజిషన్ ధ్రువపత్రాలను గుర్తించి తిరిగి అందించేలా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ



హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైన గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం శు భవార్త అందించింది. గతంలో గృహ నిర్మాణ రుణాల కోసం తనఖా పెట్టిన ఇళ్ల పట్టాలు, పొజిషన్ ధ్రువపత్రాలను తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. రుణాలు పూర్తిగా చెల్లించినప్పటికీ వివిధ కారణాలతో ఇప్ప టికీ తహసీల్దారు కార్యాలయాల్లోనే ఉండి పోయిన ఈ పత్రాలను లబ్ధిదారులకు అం దజేయాలని అధికారులను ఆదేశించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఏడులక్షల మందికి ప్రయోజనం కలగనుం ది. ఈ పథకాల అమలు సమయంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీతో పాటు లబ్ధిదారుల వాటా, బ్యాంకు రుణం రూపంలో ఆర్థిక సహాయం అందించేది. రుణం పొందే సమయంలో లబ్ధిదారులు తమ ఇళ్ల పట్టాలను భద్రతగా అధికారుల వద్ద తనఖా పెట్టేవారు. తీసుకున్న రుణాన్ని వాయిదాల రూపంలో పూర్తిగా చెల్లించిన తర్వాత ఆ పత్రాలను తిరిగి ఇవ్వాల్సి ఉండేది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పాత గృహ నిర్మాణ పథకాల అమలు నిలిచిపోవడం, - మిగతా3లో



యుద్ధ వేళ విదేశాలపై ఆధారపడే పరిస్థితి ఉండకూడదు!

- స్వదేశీ ఆయుధాలే భారత రక్షణకు అసలైన బలం
- ఆత్మనిర్భరతే యుద్ధ సంసిద్ధతకు పునాది
- ఆపరేషన్ సిందూర్‌తో స్వదేశీ ఆయుధాల సత్తా నిరూపణ
- చైనా కదలికలపై నిరంతర నిఘా.. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

తెలంగాణ పల్లెలకు డిజిటల్ వెలుగులు!

- ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్.. భారత్‌నెట్‌తో టీ-ఫైబర్‌కు కొత్త ఊపు
- కేంద్రం నుంచి రూ.3,185 కోట్ల నిధులు.. డిజిటల్ సేవలకు మార్గం సుగమం
- గ్రామీణ విద్యార్థులు, రైతులు, ప్రభుత్వ కార్యాలయాలకు మరింత ప్రయోజనం
- భారత్‌నెట్--టీ-ఫైబర్ మధ్య కీలక ఒప్పందం.
- మూడు జిల్లాల్లో ప్రయోగాత్మక అమలు.
- ఉమ్మడి కరీంనగర్‌లో 1,179 గ్రామ పంచాయతీలకు సేవలు.



హైదరాబాద్

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విప్లవానికి మార్గం సుగమమవుతోంది. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ టీ-ఫైబర్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. సవరించిన భారత్‌నెట్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ డిజిటల్ భారత్ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో టీ-ఫైబర్ నెట్‌వర్క్ విస్తరణకు ఎదురవుతున్న నిధుల సమస్యకు పరిష్కారం లభించనుంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలవుతున్న ఈ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. తెలంగాణలో గ్రామీణ ఇంటర్నెట్ సేవలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.3,185 కోట్ల - మిగతా3లో

కుటుంబంపై ప్రచారమైన అసత్యాలకు నా ఆత్మకథే సమాధానం!

- మా కుటుంబంపై ఎన్నో అవాస్తవ కథనాలు అల్లారు!
- వాటికి సమాధానంగానే ఆత్మకథ రాశా: సోనియా గాంధీ
- 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ
- రాహుల్, ప్రియాంక సమక్షంలో ఘనంగా కార్యక్రమం



అక్రమాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం!

పేదల బియ్యంపై అక్రమార్కుల కన్ను

- కార్డుదారుల నుంచి కిలో రూ.10కే కొనుగోలు
- పట్టణ ప్రాంతాల్లో డీలర్ల ఇష్టారాజ్యం
- బినామీల ద్వారా రేషన్ దుకాణాల నిర్వహణ
- లారీల్లో మహారాష్ట్ర, కర్ణాటకకు తరలింపు
- ఇథనాల్ పరిశ్రమలకు బియ్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు
- జీపీఎస్ నిఘా ఉన్నా ఆగని అక్రమ రవాణా



హైదరాబాద్

పేదలకు అందించాల్సిన ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తోంది. చౌకధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని కొందరు డీలర్లు పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం సేకరించి, భారీ మొత్తాలకు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ ప్రాంతాల్లో వెలుగుచూస్తున్న ఘటనలు ఈ అక్రమ వ్యాపారం తీవ్రతను బయటపెడుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లోని కొందరు రేషన్ - మిగతా3లో



ఎస్ఐఆర్‌పై ఈసీని నిలదీసేందుకు అనుమతించండి!

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్‌గాంధీ సహా విపక్ష నేతలు
- 48 ప్రశ్నలతో ప్రశ్నావళి సమర్పణ
- ఓటర్ల తొలగింపు, ఈసీ నిర్ణయాలపై వివరణ కోరిన నేతలు
- ఈ నెల 17న మరోసారి విచారణ

విద్యుత్ కోతలకు తావుండకూడదు!

- డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు
- రబీ సీజన్‌లో రైతులు, ప్రజలకు నిరంతర విద్యుత్
- రికార్డు స్థాయికి చేరిన విద్యుత్ డిమాండ్
- గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన వినియోగం
- జలవిద్యుత్ ఉత్పత్తిలో 4 వేల మెగావాట్ల లోటు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగ కుండా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రబీ సీజన్‌లో రైతులు, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అక్టోబరు 16న రికార్డు స్థాయిలో 20,018 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ - మిగతా3లో



పాక్ చేతికి లక్ష ఎఫ్‌పీవీ డ్రోన్లు!

- తుర్కియేతో మూడేళ్ల భారీ ఒప్పందం..
- స్వదేశంలోనే తయారీ కేంద్రాల ఏర్పాటు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆయుధ సంపత్తి పెంపుపై పాక్ దృష్టి
- నిఘా నుంచి దాడుల వరకు.. యుద్ధరంగంలో డ్రోన్లదే కీలక పాత్ర



ఇంధన ధరల సెగ.. టోకు ద్రవ్యోల్బణం 12.29 శాతానికి!

వరుసగా మూడో నెలా పెరుగుదల.. ముడి చమురు, విద్యుత్ ధరల ప్రభావం

మినరల్ ఆయిల్స్‌లో 45.57 శాతం ద్రవ్యోల్బణం.. సామాన్యులపై ధరల భారం పడే అవకాశం

మహాన్ న్యూస్

షార్ట్ సర్క్యూట్‌తో మూడు ఇళ్లలో అగ్నిప్రమాదం..

నగదు, వస్తువులు దగ్ధం

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :16-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముథోల్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు ఇళ్లలో అగ్నిప్రమాదం సంభవించి భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. మండల కేంద్రమైన ముథోల్‌లోని కూలీ గల్లీలో సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇళ్లలోని వస్తువులు మంటలకు ఆహుతి కావడంతో బాధిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. కందోల్ల గంగవ్వ, కందోల్ల అనిత, జింకొల్ల పండరీకి చెందిన ఇళ్లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి ఈ ప్రమాదంలో గంగవ్వ ఇంట్లో దాచుకున్న సుమారు రూ.50 వేల నగదుతో పాటు నిత్యావసర వస్తువులు, ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. అదేవిధంగా జింకొల్ల ఎర్రన్నకు చెందిన మందు సంచులు, 10



శనగల బస్తాలు, ఇతర సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. అనిత, పండరీ ఇళ్ల పైకప్పు భాగాలు, ఇతర వస్తువులు సైతం కాలిపోయాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు ఇతర ఇళ్లకు వ్యాపించకుండా సకాలంలో చర్యలు చేపట్టడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం ఆర్ఐ నారాయణ పాటిల్, జీపీవో నర్సయ్య, కౌసర్



ఖాన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని పరిశీలించారు. నష్టం వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. అగ్నిప్రమాదంలో ఆస్తులు కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తరచుగా జరిగే ప్రమాదాలను నివారించడానికి, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, హెచ్చరిక













బోర్డులను మరమ్మత్తు చేసి/పునఃస్థాపించాలని, మరియు ప్రమాదాల సమాచారాన్ని పంచుకోవాలని తక్షణ విజ్ఞప్తి. గౌరవనీయ సర్/మేడమ్, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) సర్వీస్ రోడ్డు వెంబడి రోజూ ప్రయాణించే వారిని మరియు స్థానిక నివాసితులను ప్రభావితం చేస్తున్న ఒక తీవ్రమైన రహదారి భద్రతా ప్రమాదాన్ని మీ తక్షణ దృష్టికి తీసుకురావడానికి నేను ఈ లేఖ రాస్తున్నాను. ప్రాథమిక భద్రతా మౌలిక సదుపాయాల కొరత ఈ మార్గాన్ని అధిక ప్రమాదకర ప్రాంతంగా మార్చింది, దీని ఫలితంగా తరచుగా దురదృష్టకరమైన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు దోహదపడే ప్రాథమిక సమస్యలు: 1. వీధి దీపాలు లేకపోవడం: ప్రస్తుతం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పొడవునా ఎక్కడా వీధి దీపాలు పనిచేయడం లేదు, దీనివల్ల రాత్రులు మరియు తెల్లవారుజామున ఈ మార్గమంతా చిమ్మచీకటిగా ఉంటోంది. ఇది వాహనదారులకు, ద్విచక్ర వాహనదారులకు మరియు పాదచారులకు అత్యంత ప్రమాదకరంగా మారుతోంది. 2. కనిపించని లేదా లేని హెచ్చరిక బోర్డులు: కీలకమైన హెచ్చరిక గుర్తులు, వేగ పరిమితులు, పదునైన మలుపుల సూచికలు మరియు హెచ్చరిక బోర్డులు లేకపోవడం, పాడైపోవడం లేదా పూర్తిగా కనపడకుండా పోవడం వల్ల, వాహనదారులు రాబోయే ప్రమాదాల గురించి తెలుసుకోలేకపోతున్నారు. ఈ తీవ్రమైన మౌలిక సదుపాయాల లోపాల కారణంగా, అనేక ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి, ఇవి మానవ ప్రాణాలను ప్రమాదంలో పడేస్తూ, తీవ్రమైన గాయాలు మరియు ఆస్తి నష్టాన్ని కలిగిస్తున్నాయి. అందువల్ల, సంబంధిత శాఖలను (నవీనూ, ×=దీ, లేదా రోడ్డు రవాణా/పోలీస్ అధికారులు వంటివి) తక్షణమే ఈ క్రింది నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించవలసిందిగా మిమ్మల్ని దయతో కోరుతున్నాను: ??ూ== సర్వీస్ రోడ్డులోని చీకటి ప్రాంతాలలో ఎత్తైన స్తంభాలను లేదా తగినన్ని వీధి దీపాలను ఏర్పాటు కనిపించే హెచ్చరిక బోర్డులను మరియు ప్రతిబింబించే గుర్తులను తొలగించి, మరమ్మతులు చేసి, ఏర్పాటు చేయండి. ??ఈ సర్వీస్ రోడ్డుపై ఇటీవల నమోదైన ప్రమాదాల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని అందించండి మరియు ఈ ప్రమాదాలకు దోహదపడే ప్రాథమిక కారణాలపై అధికారిక అభిప్రాయాన్ని లేదా అంతర్దృష్టులను పంచుకోండి, తద్వారా నివారణ చర్యలను పటిష్టం చేయవచ్చు. ఈ విషయంలో మీ సత్వర జోక్యం అమూల్యమైన ప్రాణాలను కాపాడటమే కాకుండా, ప్రజల సురక్షిత ప్రయాణానికి కూడా భరోసా ఇస్తుంది. మీ సమయానికి, పరిశీలనకు ధన్యవాదాలు. భవదీయులు, గోరటి వెంకటేశం 9666617999 ఔటర్ రింగ్ రోడ్డు సర్వీసు రోడ్డులో ప్రమాదాలు, అధికారుల నిర్లక్ష్యము, పర్యవేక్షణ లోపం కారణం అంటూ ప్రజావాణి లో అప్లికేషన్ చేసిన గోరటి వెంకటేశం ఔటర్ రింగు రోడ్డు సర్వీసు రోడ్డు లో స్పీడ్ బ్రేక్ లను చూపిస్తున్న దిక్సూచి బోర్డు లు, సర్వీసు రోడ్డు పక్కల లైట్లు, స్పీడ్ లిమిట్ బోర్డులు, దిశ చూపించే బోర్డులు ఇలా సర్వీసు రోడ్డులో ప్రతి ఒక్క సూచి కనిపించక రోజు ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని, చెట్టు చాటుకు దాగున్న సూచి కనిపించక, స్పీడ్ అదుపు తప్పి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎంతో మంది అమాయకులు అధికారుల పర్యావేక్షణ లోపం తో చెట్టు చాటుకు దాకున్న సూచీ ల కారణంగా జీవితాలు కోల్పోతున్నారని , వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఇంకా రెండేళ్లే గడువు

మూడేళ్లు గడిచినా పూర్తిస్థాయిలో అమలుకాని హామీలు.. పెండింగ్‌లో ఉన్న పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లి

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్: 16

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన పింఛన్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఇప్పటికైనా అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల తర్వాత కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొంటూ, ఇంకా పెండింగ్‌లో ఉన్న పింఛన్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు అందక ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఎప్పుడు అందిస్తుందని ప్రశ్నించారు. కేవలం చెక్కుల పంపిణీకే పరిమితం కాకుండా, హామీ ఇచ్చిన తులం బంగారం పథకాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన ప్రభుత్వ పథకాల ఫలాలు అందించాలని కోరారు.



నిర్మల్ జిల్లా, బైంసా మండల్, లొ దేగాం మేజర్ గ్రామపంచాయతీ,ఈరోజు చేయుత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ దేగాం లో -76 పెన్షన్ మంజూరు కావడం జరిగింది,



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 16-11-2026 నిర్మల్ జిల్లా బైంసా మండల ప్రతినిధి బాలు. ఈ మంజూరి పత్రాలను గౌరవ ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారి చేతులు మీదుగా, ఎంపీడీవో నీరజ్ కుమార్, గ్రామపంచాయతీ సర్పంచ్, బైంసా మండల్ బిజెపి పార్టీ అధ్యక్షురాలు, సర్పంచ్ ల సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, శ్రీమతి సిరం సుష్మా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగింది.

టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా అమ్మన నరసింహారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

దుబ్బాక మండల శాఖ హర్షం.. అభినందనలు



మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 16: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా అమ్మన నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల దుబ్బాక మండల శాఖ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు జి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి. రాజు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుబ్బాక మండలంలోని ఎంపీపీఎస్ నంబర్-1 పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నరసింహారెడ్డి 2005లో అప్పటి ఏపిటిఎఫ్‌లో సామాన్య కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని తెలిపారు. 2011లో దుబ్బాక మండల ప్రధాన కార్యదర్శిగా, 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా, 2017లో జిల్లా కార్యదర్శిగా, 2019 నుంచి ఇటీవల వరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని కొనియాడారు. నవంబర్ 14న నిర్వహించిన జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయనను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం దుబ్బాక మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నిరంతర పోరాట పటిమ, నిబద్ధతకు ఈ ఎన్నిక నిదర్శనమని అన్నారు. నరసింహారెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి, సామాజిక సమస్యల పరిష్కారానికి మరింత బలమైన ఉద్యమాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దుబ్బాక మండల శాఖ నాయకులు, కార్యకర్తల తరపున నూతన జిల్లా అధ్యక్షుడు అమ్మన నరసింహారెడ్డికి మరోసారి అభినందనలు తెలిపారు.

చలి తీవ్రత.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ హేమరాజ్ సింగ్



మహాన్ న్యూస్, దుబ్బాక,నవంబర్ 16: రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని దుబ్బాక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, ఆస్తమా, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్ముకుంటుండటంతో పల్లెలు మంచు దుప్పటి కప్పుకున్నట్లుగా కనిపిస్తున్నాయి. చెట్లు, గుట్టలు మంచు అందాలతో కనువిందు చేస్తున్నప్పటికీ, చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగమంచు కారణంగా గ్రామాల్లో వీధి దీపాలను సైతం ఆలస్యంగా ఆర్పుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. చలికాలంలో అనవసరంగా బయటకు రావద్దని, అత్యవసరమైతే తగిన జాగ్రత్తలతో ప్రయాణించాలని సూచించారు. గోరువెచ్చని నీటిని తాగడంతోపాటు వేడిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. చలి నుంచి రక్షణ కోసం స్వెటర్లు, మంకీ క్యాప్స్ ధరించాలని, వెచ్చని వాతావరణంలో ఉండేందుకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చలి కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. దుబ్బాక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

మనిషి దేనినైతే ఎక్కువగా తలుస్తాడో దాని రూపాన్నే పొందుతాడు.

నవంబర్ 16. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. మనకు నిత్యమూ ఏదో ఒక సమస్య వస్తూనే ఉంటుంది. అయితే సమస్యను వదిలి పరిష్కారం మీద దృష్టి పెట్టడం మానేసి, సమస్య పైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తూ ఉంటాం. కనుకే సమస్య తీరకపోగా మరింత జటిలం అవుతుంటుంది. తీవ్ర మనోవ్యధకు కారణం అవుతుంది. ఫలితంగా మానసికంగా కృంగిపోయి పలు రకాల అనారోగ్యాలను తెచ్చుకుంటున్నాం. బుద్ధిమంతుడు అయినవాడు సమస్యను వదిలి పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలి. అసలు సమస్యకు మనం లొంగకపోతే సగం పరిష్కారం దొరికినట్లే! మిగతా మన ప్రయత్నం ద్వారా సాధించుకోవచ్చు. కనుక ఇలలో సమస్యలకు, అవరోధాలకు, అడ్డంకులకు లొంగవద్దు. భగవంతుడే అన్నింటికీ సరైన పరిష్కారం. కనుక ప్రయత్నం చేయండి. పరమాత్మను నమ్మండి. ఏ సమస్యా ఏమి చేయలేదు మనల్ని. చాలా మందిలో సహజంగా వచ్చే ప్రశ్న.. దేన్నయినా జయించాలన్నా, దోషాలను పరిహరించాలన్నా ముందు నేనేమి చేయాలి..? మొదట నీలోని దుర్గుణాలను జయిస్తే సమాజంలో దేన్నైనా జయించటానికి అర్హత లభిస్తుంది. ఇంట గెలిచి రచ్చ గెలవడం అంటే అదే, జీవనంలో ధర్మాచరణ ద్వారానే మనం దోషాలన్నింటిని పరిహరించగలం. పురాణాలు, ధర్మశాస్త్రాలు, అవతార పురుషుల జీవితాలు మనకు సహనాన్ని బోధిస్తున్నాయి. భారతీయ హృదయానికి ఆయువు పట్టులాంటి సహనాన్ని వదిలి ధ్యానం మాత్రమే చేయాలనుకోవటం అత్యాశే అవుతుంది. శ్రీకృష్ణుడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు. తన 12వ ఏటనే శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతం ఎత్తాడు. బ్రహ్మకు సైతం అంతు చిక్కని శక్తిని ప్రదర్శించాడు. అయినా ఆయన వచ్చిన పనులన్నీ పూర్తి చేయటానికి 120 సంవత్సరాల కాలం జీవించాల్సి వచ్చింది. మన జీవన పరమార్థమేమిటో, వచ్చిన పనేమిటో, మనకు తెలియకపోవచ్చు. కానీ.. అవతరించిన దైవానికి అన్నీ తెలుసు. సహనం నేర్పటం కూడా అవతార రహస్యంలో భాగం కాబట్టి వారు కూడా కాలానుగుణంగానే వ్యవహరించారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి మనసులు వేరైనా అనుసరించిన ధర్మం, ఆచరించి చూపిన సచ్ఛీలం ఒక్కటే... శ్రీరాముని



పూజించడం అంటే ఆయన సద్గుణాలను అలవర్చుకోవటం! సద్గుణ సంపత్తితో దేన్నైనా జయించవచ్చు.?? కమటం రవి సర్వం శ్రీకృష్ణార్పణమస్తు??

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా"

నవంబర్ 16. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966732767. పథకం వివరాలు :రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఒక భరోసా ఇవ్వడం కోసం , కుటుంబాన్ని పోషించే వ్యక్తి (18-59 ఏళ్ల వయసు) మరణించినప్పుడు , ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం లక్ష్యం ముఖ్య విషయాలు:- ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షలలిలో జీవిత బీమా ఎవరికి వర్తిస్తుంది ? కుటుంబాన్ని పోషించే 18 నుండి 59 ఏళ్ల వయసు గల సభ్యుడు ఎలా ఎంపిక చేస్తారు ? వయస్సు ధృవీకరణకు ఆధార్ కార్డ్ ప్రతిని ఆధారంగా తీసుకుంటారు లక్ష్యం :కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడం ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి ? పోస్టర్ లో చెప్పిన ప్రకారం, మీ దగ్గరలో ఉన్న: - వీణూ కార్యాలయం - గ్రామ పంచాయతీ కార్యాలయం - మున్సిపల్ కార్యాలయం పైన పేర్కొన్న కార్యాలయాల్లో అన్న అధికారులను సంప్రదించాలి. ప్రభుత్వం ప్రకటించే అధికారిక మార్గదర్శకాలు, అర్హతలు చూడాలి. ముఖ్యమైన విషయం: స్వర్గీయ శ్రీమతి "ఇందిరా గాంధీ జయంతి" సందర్భంగా నవంబర్ 19న ఈ పథకాన్ని ప్రారంభించి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా శిబిరాలను నిర్వహిస్తారు...



పటాన్‌చెరులో ఘనంగా ఛట్ పూజ వేడుకలు..







పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.

నవంబర్ 16. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. ఉత్తర భారతీయులకు ఛట్ పూజ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు. పటాన్‌చెరు: పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని సాకి చెరువు, అల్విన్ కాలనీ, బాలాజీ నగర్, శ్రీరామ్ నగర్ కాలనీ, నేతాజీ నగర్ ప్రాంతాల్లో ఉత్తర భారతీయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఛట్ పూజ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు, ఉత్తర భారతీయ







సోదర సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఛట్ పూజ సందర్భంగా భక్తులు సూర్యభగవానుడు, ఛట్టి మాతను ఆరాధిస్తూ చెరువుల తీరాల్లో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం భక్తులు ఎంతో నియమనిష్ఠలతో ఈ పవిత్ర పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ.. ఛట్ పూజ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా సూర్యభగవానుడిని ఆరాధిస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే ఈ పండుగకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం మినీ ఇండియాగా ప్రసిద్ధి చెందిందని, వివిధ రాష్ట్రాలు, భాషలు, మతాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు ఐకమత్యంతో జీవించడం ఈ ప్రాంత ప్రత్యేకత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంప్రదాయాలను గౌరవించుకుంటూ, పరస్పర సోదరభావంతో పండుగలను జరుపుకోవడం సామాజిక ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉంటూ, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఛట్ పూజ సందర్భంగా ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, సూర్యభగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాద్రి పృథ్వీరాజ్ ఆకాంక్షించారు.

జగదీర్ గుట్ట 17వ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.



మహా న్ న్యూస్ నవంబర్ 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర. జగదీర్ గుట్ట:.... జగద్గిరిగుట్టలో నిర్వహించిన 17వ సదర్ సమ్మేళన ఉత్సవ వేడుకలకు గౌరవ ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సదర్ సంబరాల ను తిలకించి యాదవ సోదరులు ఐక్యతకు సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి సమ్మేళనాలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో సదరు ఉత్సవాల ప్రాధాన్యత ఎంతో గొప్పదని తెలిపారు అనంతరము ఇటువంటి ఘనమైన వేడుకలను క్రమబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన సదన్ ఉత్సవ సమితి నాయకులకు శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో నిర్వాకులు శేఖర్ యాదవ్ నాయకులు బుచ్చిరెడ్డి మోతే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం

:... అనే నినాదాన్ని ఎంచుకున్న కూన శ్రీశైలం గౌడ్.



మహాను న్యూస్ నవంబర్ 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడును ఈరోజు షాపూర్ నగర్ నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు సంక్షేమ సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు స్థానిక ప్రజలు మర్యాదపూర్వకంగా శ్రీశైలం గౌడ్ ను కలిశారు ఈ సందర్భంగా వివాహ శుభాకాంక్షలు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రమును అందజేయడంతో పాటు మంచినీరు డ్రైనేజీ అంతర్గత రోడ్లు కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు అనంతరము స్పందించిన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన ప్రధాన లక్షమని ప్రజలకు తెలియజేసినారు. తెలియజేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కూడా కృషి చేస్తానని తెలిపారు..

దుబ్బాక మండలానికి 9 గోల్డ్ మెడల్స్ -- 100 శాతం విజయం!

మహాన్ న్యూస్,దుబ్బాక, నవంబర్ 16: తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో దుబ్బాక విద్యార్థుల చారిత్రాత్మక ఘనత 9 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని.. 9 బంగారు పతకాలు సాధించి దుబ్బాక మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. సంగారెడ్డి జిల్లా భానూర్‌లో నవంబర్ 15న నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో దుబ్బాక మండలానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ పోటీల్లో దుబ్బాక మండలం నుంచి 9 మంది విద్యార్థులు పాల్గొని, 9 బంగారు పతకాలు సాధించి 100 శాతం విజయాన్ని నమోదు చేశారు. యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన దుబ్బాక మండలంలోని నాలుగు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో తమ ప్రతిభను చాటుకుని బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. పాఠశాలల వారీగా బంగారు పతకాల వివరాలు మాస్టర్ మైండ్ స్కూల్, దుబ్బాక -- 5 గోల్డ్ మెడల్స్ సరస్వతి గ్లోబల్ స్కూల్ -- 2 గోల్డ్ మెడల్స్ గాయత్రి వివేకానంద విద్యాలయం -- 1 గోల్డ్ మెడల్ రజనీకాంత్ రెడ్డి స్కూల్ -- 1 గోల్డ్ మెడల్ బంగారు పతక విజేతలు మాస్టర్ మైండ్ స్కూల్: హన్విక ప్రియా, వివాన్, నక్షని హనిష్, సాత్విక్, క్రిష్. సరస్వతి గ్లోబల్ స్కూల్: రిశ్విత, శిల్పిత. గాయత్రి వివేకానంద విద్యాలయం: వర్ష. రజనీకాంత్ రెడ్డి స్కూల్: గగన్. అకాడమీ వ్యవస్థాపకులకు ప్రత్యేక సత్కారం ఈ అద్భుత





విజయాన్ని పురస్కరించుకుని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మరియు సుశాంక్ వర్ధన్లను పవర్ డ్రాగన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారు మాస్టర్ మెమెంటోతో ఘనంగా సత్కరించి, డ్రాగన్ షో ప్రదర్శనతో అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనం ఈ విజయం ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిరంతర సాధనతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని 100 శాతం విజయాన్ని సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని రాష్ట్రస్థాయి విజేతలుగా తీర్చిదిద్దడంలో నిరంతర శిక్షణ ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించి, పోటీల్లో పాల్గొనేలా సహకరించిన నాలుగు పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖుల అభినందనలు ఈ విజయాన్ని పురస్కరించుకుని వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్, ూూఖూ× జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సుబ్బు షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు సురేందర్ సుబ్బు, సుశాంక్ వర్ధన్, పి.టి. శ్రీనివాస్ గౌడ్ తదితరులు బంగారు పతక విజేతలను, యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. దుబ్బాక మండల విద్యార్థుల ఈ విజయం కేవలం పతకాల సాధన మాత్రమే కాదు.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగగల ప్రతిభ ఉందని నిరూపించిన ఘనత.

తెల్లాపూర్‌లో భారీ అగ్నిప్రమాదం

కేసీఆర్ నగర్ ఫేజ్-1 సమీపంలోని టైల్స్ నిల్వ కేంద్రంలో చెలరేగిన మంటలు

మహాన్ న్యూస్ తెలుగుదినపత్రిక చీఫ్ ఎడిటర్ 16-11-2026 తెలంగాణ స్టేట్. హైదరాబాద్. తెల్లాపూర్: సంగారెడ్డి జిల్లా పరిధిలోని తెల్లాపూర్ డివిజన్, కేసీఆర్ నగర్ ఫేజ్-1 సమీపంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ నిర్మాణ సంస్థకు చెందిన టైల్స్ నిల్వ కేంద్రంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది. సమాచారం అందుకున్న హైడ్రా , అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మంటలు మరింత విస్తరించకుండా అగ్నిమాపక సిబ్బంది వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై కొల్లూరు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, రాంబాబు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, ఆస్తి నష్టం, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

మహాన్ న్యూస్

పటాన్చెరులో ఘనంగా మాస్టర్స్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు పాల్గొన్న మాధ్రి పృథ్వీరాజ్ గారు.







నవంబర్ 16. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పటాన్చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్స్‌లో మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మాధ్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. 30 సంవత్సరాల నుంచి 90 సంవత్సరాల వయస్సు వరకు వివిధ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జనవరిలో నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వయస్సు కేవలం అంకె మాత్రమే.. క్రీడలకు ఎప్పుడూ వయోపరిమితి లేదు! అనే స్ఫూర్తిని చాటిచెప్పిన ఈ క్రీడా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

లబ్ధిదారులకు పింఛన్ ప్రొసీడింగ్‌లు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాపీలు అందజేసిన పాతూరి వెంకటస్వామి గౌడ్, సర్పంచ్ నీల ప్రభాకర్.

మహాన్ న్యూస్,,అక్బర్ పేట్ భూంపల్లి, నవంబర్ 16: అక్బర్‌పేట-భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన పింఛన్ల ప్రొసీడింగ్ కాపీలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాపీలను దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ అందజేశారు. శ్రీ రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పింఛన్ల ద్వారా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పిస్తుండగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మరపు ఎల్లం యాదవ్, గోపరి



రమేష్, పంచాయతీ కార్యదర్శి గణేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి..

బీడీ కార్మికులు, వృద్ధులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలి.. ఎన్నికల హామీ మేరకు పింఛన్లు పెంచాలి.

పెండింగ్ సాగునీటి కాలువలు, రోడ్లు, మున్సిపల్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి



మహాన్ న్యూస్, అక్బర్‌పేట--భూంపల్లి : నవంబర్ 16: దుబ్బాక నియోజకవర్గంలో ప్రజలు, రైతులు, బీడీ కార్మికులు, వృద్ధులు, పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు.సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట--భూంపల్లి మండలం నగరం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కొత్త పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లబ్ధిదారులకు మంజూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బీడీ కార్మికులు, వృద్ధులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలి.. దుబ్బాక నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో బీడీ కార్మికులు ఉన్నారని, కొత్తగా పీఎఫ్ కార్డులు మంజూరైన బీడీ కార్మికులకు కూడా అర్హత మేరకు పింఛన్లు అందించాలని కోరారు. గత మూడేళ్లుగా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో అనేకమంది అర్హులైన పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వృద్ధులు, బీడీ కార్మికులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లను పెంచాలని కోరారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కులవృత్తుల వారికి పింఛన్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సాగునీటి కాలువల పనులు వెంటనే పూర్తి చేయాలి.. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు సంబంధించి దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఉపకాలువల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన భూసేకరణ పూర్తి చేసి, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, కాంట్రాక్టర్లను నియమించి కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. తద్వారా సాగునీటి సౌకర్యం అందక ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దుబ్బాక మున్సిపాలిటీకి రూ.20 కోట్ల నిధులు విడుదల చేయాలి.. గతంలో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మంజూరైన రూ.20 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ నిధులను తిరిగి మంజూరు చేసి పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. హబ్సిపూర్ నుంచి దుబ్బాక వరకు ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని పూర్తిగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టి, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలి.. గ్రామపంచాయతీల్లో నిధుల కొరత కారణంగా గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి. నియోజకవర్గంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దుబ్బాక పరిధిలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త బోరుబావుల తవ్వకానికి అనుమతులు ఇచ్చి, అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తూ కరెంటు కోతలు లేకుండా చూడాలని, యాసంగి సీజన్‌లో రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి దృష్టికి దుబ్బాక సమస్యలు తీసుకెళ్లాలి.. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాకు రానున్న నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వివేక్ వెంకటస్వామి దుబ్బాక నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలు, అభివృద్ధి పనులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమం, రైతుల ప్రయోజనాలు, దుబ్బాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్ సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు.

మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు బలవన్మరణం...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి).తేది:16-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని రంజని గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన సాయినాథ్ (26) అనే యువకుడు ఆదివారం రాత్రి ఇంటి దగ్గర మద్యం మత్తులో పురుగుల మందు సేవించగా సోమవారం మృతి చెందాడు.కొంతకాలంగా మద్యానికి బానిసైన సాయినాథ్ ఆదివారం ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఎస్.ఐ కృష్ణా రెడ్డి తెలిపారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వెల్లడించారు.

జన్మదిన జరుపుకుంటున్న చిరంజీవి పార్థును దీవించిన శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి.



మహా న్ న్యూస్ నవంబర్ 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. వేణు-- కళ్యాణి దంపతుల కుమారుడు పార్థ జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారి పార్థకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దీవెనలు అందజేసిన టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి.

ఐ జె యు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు ఇరువురు.



మహాన్ న్యూస్ నవంబర్ 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర. కుత్బుల్లాపూర్:... తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులు విజయం సాధించారు. అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గొల్ల బుచ్చన్న ఫలితాలను ప్రకటించారు. తెలంగాణ నుండి 14 మంది ఎన్నిక కాగా మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్లేపల్లి రవిచంద్ర, కుత్బుల్లాపూర్ సాక్షి రీజినల్ ఇంచార్జ్ రంగు వెంకటేశం గౌడ్ లు ఉన్నారు.

రంగారెడ్డి కలెక్టరేట్‌లో కాంటినెంటల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం







ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి సకాలంలో మెరుగైన వైద్య చికిత్స అందించాలనే లక్ష్యంతో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం (జుమా) లబ్ధిదారులతో పాటు సాధారణ ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా కాంటినెంటల్ హాస్పిటల్స్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ విభాగాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా వైద్యులు సూచించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

రామోజీరావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

చెరుకూరి రామోజీరావు పూర్తి పేరు జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 16 నవంబర్ 1936 రోజున మరణము , 8 జూన్ 2024 ఒక భారతీయ వ్యాపారవేత్త మీడియా యజమాని సినిమా నిర్మాత ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిలిం సిటీ ఈనాడు వార్త పత్రిక టీవీ ఛానల్ ఈటీవీ నెట్వర్క్ చలనచిత్రం నిర్మాత సమస్త ఉషా కిరణ్ మూవీస్ యాజమాన్యంలోని రామోజీ గ్రూప్ రామోజీరావు అధిపతిగా ఉన్నారు రామోజీరావు సినీ నిర్మాతగా వ్యాపారవేత్తగా మీడియాధిపతిగా పత్రిక అధినేతగా అనేక రంగాలలో రాణించి బహుముఖ ప్రజ్ఞాశాలి గా మారినారు జననము 16 నవంబర్ 1936 రోజున రామోజీరావు గారు పెదపారుపూడి గ్రామం కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో జన్మించిన మరణము, 8 జూన్ 20 24 రోజున మరణ స్థలము హైదరాబాద్ తెలంగాణ భారతదేశం జాతీయతా భారతీయుడు వృత్తి వ్యాపారవేత్త మీడియా పురస్కారాలు పద్మ విభూషణ్ 2016 రోజున రామోజీ రావు ఇతర వ్యాపార సంస్థలలో మార్గదర్శి చిట్ఫండ్ డాల్ఫిన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ కళాంజలి షాపింగ్ మాల్ ప్రియా ఫుడ్స్ ఈటీవీ విన్ ఓ మయూరి ఫిలిం డిస్ట్రిబ్యూటర్ ఉన్నారు తెలుగు సినిమా రంగానికి రామోజీరావు చేసిన సేవలకు గాను నాలుగు ఫిలింఫేర్ అవార్డులు సౌత్ ఐదు నంది అవార్డులు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు 2016లో జర్నలిజం సాహిత్యం విద్యలో ఆయన చేసిన కృషికి గాను రామోజీరావుకు భారత దేశపు రెండవ అత్యంత పురస్కారం పద్మ విభూషణ్ ఇచ్చి రామోజీరావును సత్కరించారు వ్యక్తిగత జీవితం చెరుకూరి రామోజీరావు 16 నవంబర్ 1936 రోజున భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా పెదపారుపూడి గ్రామంలో తెలుగు మాట్లాడే కమ్మ కుటుంబంలో జన్మించినాడు రామోజీరావు స్థాపించిన రామోజీ గ్రూప్ ఆ దినంలో మార్గదర్శి చిట్ఫండ్ ఈనాడు వార్త పత్రిక ఈటీవీ నెట్వర్క్ రమాదేవి పబ్లిక్ స్కూల్ ప్రియా ఫుడ్స్ కళాంజలి ఉషా కిరణ్ మూవీస్ హైదరాబాద్ సమీపంలోని రామోజీ ఫిలిం సిటీ ఉన్నాయి రామోజీరావు ఆంధ్రప్రదేశ్లోని డాల్ఫిన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్గా కూడా పనిచేశాడు రామోజీరావు చిన్న కుమారుడు చెరుకూరి సుమన్, 7 సెప్టెంబర్ 2012 రోజున లుక్మేమియాతో మరణించినారు రామోజీరావు 87 ఏళ్ల వయసులో, 8 జూన్ 8న గుండెపోటుతో మరణించినాడు ఆయన అంత్యక్రియలు రామోజీ ఫిలిం సిటీలో, 9 జూన్ 2024 రోజున ప్రభుత్వ గౌరవాలతో జరిగినాయి అక్కడ ఆయన స్మారకం నిర్మించినారు ఆయన మరో కుమారుడు చెరుకూరి కిరణ్ అవార్డులు గౌరవాలు పౌర గౌరవాలు పద్మ విభూషణ్ 2016 భారత ప్రభుత్వం జాతీయ చలనచిత్ర పురస్కారాలు ఉత్తమ తెలుగు చలనచిత్రంగా జాతీయ చలనచిత్రంగా అవార్డు నిర్మాత నువ్వే కావాలి 2000 ఫిలింఫేర్ అవార్డులు ఫిలింఫేర్ ఉత్తమ చిత్ర అవార్డు తెలుగు ప్రతిఘాత 1985 ఫిలింఫేర్ స్పెషల్ అవార్డు దక్షిణాది భార సినిమా రంగానికి చేసిన కృషికి 98 ఫిలింఫేర్ ఉత్తమ చిత్రా అవార్డు తెలుగు నువ్వే కావాలి అచీవ్మెంట్ అవార్డు సౌత్ 2004 నంది అవార్డులు ఉత్తమ ఫీచర్ ఫిలిం సిల్వర్ కాంచన గంగ 1984 ఉత్తమ ఫీచర్ ఫిలిమ్ ఓల్డ్ మయూరి 1985 ఉత్తమ ఫీచర్ ఫిలిం సిల్వర్ మౌన పోరాటం 1989 ఉత్తమ ఫ్యూచర్ ఫిలిం కాన్సియా అశ్విని 1991 ఉత్తమ బాలల చలనచిత్రం గోల్డ్ తేజ 1992 ఈరోజు చెరుకూరి రామోజీరావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కరుణానిధి సదా మీ సేవలో మీ కర్ణాటక నియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి



ఊదా దేవి పాసి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఊదాదేవి పాసి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి వాసి జననము 1830 నుండి 1857 వరకు ఒక భారతీయ మహిళ స్వాతంత్ర సమరయోధురాలు ఈమె 1957 నాటి భారత తిరుగుబాటు సమయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా భారతీయ సైనికుల తరపున యుద్ధంలో పాల్గొన్నారు ఈమె ఆవత్ చివరి నవాబ్ అయిన వాజిద్ అలీషా యొక్క మహిళా దళంలో సభ్యురాలు జననము 30 జూన్ 1830 రోజున గోమతి నగర్ లక్నో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశం మరణము 16 నవంబర్ 1857 రోజున వయసు 27 సంవత్సరంలో మానస స్థలము చెకిందర్భాగ్ లక్నో భారతదేశం దీనికి ప్రసిద్ధి చెందింది 1857 నాటి భారత తిరుగుబాటు అగ్రవర్ణ చరిత్రను ఝాన్సీ రాణి వంటి అగ్రవర్ణ వీర వనితల ప్రతిఘటన కృషిని ప్రముఖంగా చూపిస్తున్నప్పటికీ వాస్తవానికి బ్రిటిష్ వలస పాలన నుండి స్వాతంత్రం కోసం జరిగిన పోరాటాలలో ఉదాదేవి పాసి వంటి దళిత ప్రతిఘటన యోధులు కూడా ఉన్నారు హోదా దేవి పాసి మధు ఇతర దళిత మహిళ యోధులను నేడు 1857 భారత తిరుగుబాటు యోధులు లేదా దళిత వీరంగ నలు గా మరించుకుంటారు ఆమె హజరత్ మహల్ సైన్యంలో సైనికుడైన మక్కా వాసిని వివాహం చేసుకోండి బ్రిటిష్ పరిపాలనపై భారత ప్రజలలో పెరుగుతున్న ఆగ్రహాన్ని చూసి ఉదాదేవి యుద్ధంలో చేరడానికి ఆ జిల్లా రాణి వేగం హజరత్ మహిళను సంప్రదించింది వారి వైపు వస్తున్న యుద్ధానికి సిద్ధం కావడానికి వేగం తన ఆధ్వర్యంలో ఒక మహిళ దళాలని ఏర్పాటు చేయడంలో ఆమెకు సహాయపడింది బ్రిటిష్ వారు అవాజ్ పై దాడి చేసినప్పుడు హోదా దేవి మరియు ఆమె భర్త ఇద్దరు సాయిధ ప్రతిఘటనలు భాగమయ్యారు యుద్ధంలో తన భర్త మరణించాడని విన్నప్పుడు ఆమె తన చివరి పోరాటాన్ని పూర్తి శక్తితో ప్రారంభించినారు బాల్యము ఉదాదేవి ముపై జోన్ 1830 రోజున ఉత్తరప్రదేశ్లోని లక్నో జిల్లాలోని బుజ్జారియా గ్రామంలో ప్రస్తుతం గోమతి నగర్ అని పిలుస్తారు పాసి కుటుంబంలో జన్మించిన ఆమె భర్త మక్కా వారి కాలంలో గొప్ప మల్లయోధుడు 1957 శర ద్రుతువులో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క పెరుగుతున్న ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఢిల్లీ ఝాన్సీ మరియు కాన్పూర్ నగరాలలో ఒక సాధారణ తిరుగుబాటు జలరేగింది లక్నోలో గోమతి నది ఒడ్డున తిరుగుబాటుదారులచే చుట్టుముట్టబడి తగినంత సరఫరాలు లేక 2200 మందితో కూడిన ఒక చిన్న బ్రిటిష్ సైనిక తలం ప్రాణాలతో కొట్టుమిట్టాడేంది సెప్టెంబర్ లో బ్రిటి సైనికుల సహాయక స్థలం చుచుకెళ్ళింది కానీ తిరిగి వెళ్లడానికి వారికి తగినంత ఆయుధం బలం లేదు ఊదా దేవి నవంబర్ 1857 రోజున జరిగిన సికందర్ బాగ్ యుద్ధంలో పాల్గొంది తన బెటాలియన్ కు ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆమె ఒక రావి చెట్టు ఎక్కి ముందుకు వస్తున్న బ్రిటిష్ సైనికులపై కాల్పులు జరపడం ప్రారంభించింది గాయపడిన వాటిలో చాలామందికి బుల్లెట్ గాయాలు ఉన్నాయని అది నిటారుగా కిందికి దూసుకెళ్లాయని ఒక బ్రిటిష్ అధికారి గమనించినాడు దాగివున్న స్నైపర్ పై అనుమానంతో అతను తన అధికారులను చెట్లపై కాల్పులు జరపమని ఆదేశించినాడు దాంతో ఒక తిరుగుబాటుదారుడు కిందపడి నేల మీద చనిపోయి పడిపోయాడు విచారణలో ఆ స్నైపర్ ఉదాదేవి పాపి అని తెలిసింది విలియం రెమినెన్స్ ఆఫ్ ది గ్రేట్ యూనిటీ లో ఉదాదేవి గురించి ఇలా వ్రాశారు ఆమె వద్ద పాత నమూనాకు చెందిన రెండు బరువైన క్యాలరీ ఇస్టల్స్ ఉన్నాయి. వాటిలో ఒకటి ఆమె బెల్టులో ఇంకా లోడ్ చేసి ఉంది మరియు ఆమె సంచిలో ఇంకా సగం మందు గుండు సామాగ్రి నిండి ఉంది దాడిలో ముందే జాగ్రత్తగా సిద్ధం చేసుకున్న చెట్టు పైనుండి ఆమె అరజుడును సైగా పురుషులను చంపింది ముఖ్యంగా పిలిభిత్ పాసిలు ఊదాదేవి పాసి అమరత్వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదీన సమావేశం అవుతారు హోదా దేవి పేరుమీద బెటాలియన్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 20 మార్చ్ 2021 రోజున దళిత మహిళా స్వాతంత్ర సమరయోధు రాలు ఊదా దేవి పేరు మీద ప్రావెన్నియల్ ఆర్మ్ కాన్టాపులరి పిఎసి మహిళను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది భారత స్వాతంత్ర పోరాటంలో తమను తాము త్యాగం చేసుకున్న ముగ్గురు మహిళ యోధులు రాణి గోదాదేవి మరియు జలకరి బాయిల వీర్ల మీద మూడు పీఏసీ మహిళా బెటాలియన్లు ఏర్పాటు చేయబడినాయి దీనికి సంబంధించి అన్ని లాంఛనాలు ఇప్పటికే పూర్తి అయ్యాయి అని రాని అవంతి భాయ్ లోది వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ యోగి ఆదిత్యనాథ్ అన్నారు ఈరోజు ఊదాదేవి పాసి గారి వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ట సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారు చేసిన శక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి



జాతీయ స్థాయిలో సేవలకు గుర్తింపు

ఢిల్లీ వేదికగా అంతర్జాతీయ 'సేవారత్న' అవార్డు అందుకున్న వనం లక్ష్మీకాంత్ రెడ్డి

చేవెళ్ల నవంబర్ 16 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్

చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, యువ నాయకులు వనం లక్ష్మీకాంత్ రెడ్డి దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక బహుజన సాహిత్య అకాడమీ 20వ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్లో అంతర్జాతీయ 'సేవారత్న' పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు డా.నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్' పురస్కారాన్ని స్వీకరించారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు 500 మంది ప్రముఖ ప్రతినిధులు (డెలిగేట్స్) ఈ వేడుకకు హాజరయ్యారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి, సమాజోద్ధరణ కోసం లక్ష్మీకాంత్ రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి నిర్వాహకులు ఈ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా వనం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... పురస్కారాన్ని అందుకోవడం గర్వకారణంగా ఉందని, తన సేవలను గుర్తించి అంతర్జాతీయ అవార్డును అందించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు డా. నల్ల రాధాకృష్ణకు, వారి టీమ్ సభ్యులు, కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తన సమాజ సేవా బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజా సేవలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.



కర్తార్ సింగ్ సభ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



కర్తార్ సింగ్ సరాబ గారి వర్తంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కర్తార్ సింగ్ సభ గారి జననము 24 మే 1896 రోజున మరణము 16 నవంబర్ 1915 రోజున ఒక భారతీయ విప్లవకారుడు 15 సంవత్సరాల వయసులో అతను గదర్ పార్టీలో సభ్యులు అయ్యాడు తరువాత నాయకత్వం పాత్రను స్వీకరించి ఉద్యమంలో అత్యంత చెడుకైన సభ్యుడిగా భారత స్వాతంత్ర ఉద్యమం కోసం పోరాడినాడు నవంబర్ 1915లో రాహుల్ లోని సెంట్రల్ జైలులో ఉద్యమంలో అతని పాత్రకు గాను 19 సంవత్సరాల వయసులో అతనికి మరణశిక్ష విధించబడింది పుట్టింది 24 మే 1896 సరభ పంజాబ్ ప్రావిన్సీ బ్రిటిష్ ఇండియా భారతదేశం ప్రస్తుతం పంజాబ్ భారతదేశం మరణము 16 నవంబర్ 1915 రోజున వయసు 19 సంవత్సరములు సెంట్రల్ జైలు పంజాబ్ ప్రేవేన్సీ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం పంజాబ్ పాకిస్తాన్ మరణానికి కారణం ఉరిశిక్ష ఇతర పేరు కర్త సింగ్ మృతి విప్లవకారుడు యజమాని గద రూ పార్టీ దీనికి ప్రసిద్ధి చెందింది గద్దర్ పార్టీలో అత్యంత చురుకైన సభ్యులలో ఒకరిగా ఉండటం ఉద్యమం స్వాతంత్ర ఉద్యమం బాల్యం కర్తార్ సింగ్ పంజాబ్లోని లుధియానా సమీపంలో ఉన్న సరదా అని గ్రామంలో ఝూట్ సిక్కు కుటుంబానికి చెందిన మంగళ్ సింగ్ గ్రే వాల్ మరియు సాహిబ్ కౌరులకు జన్మించినాడు అతను చాలా చిన్న వయసులోనే అతని తండ్రి మరణించినాడు తత్ఫలితంగా అతని తాత అతని పెంచినాడు తన గ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన తర్వాత సింగ్ లూధియానాలోని మాల్వా కల్స ఉన్నత పాఠశాలలో చేరినాడు అతను అక్కడ ఎనిమిదవ తరగతి వరకు చదువుకున్నాడు జూలై 1912లో అతను బర్కరిలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం చేరడానికి షాన్ ప్రావెన్సీ కు చేరడానికి ప్రయాణించినాడు కానీ అతను చదువుకున్నాడనడానికి ఆధారులు అస్పష్టంగా ఉన్నాయి కర్తార్ సింగ్ చేరినట్లు విశ్వవిద్యాలయం వద్ద ఇలాంటి రికార్డు లేదు బర్కరిలోని భారతీయ విద్యార్థుల నలంద క్లబ్తో అతని అనుబంధం అతని దేశభక్తి భావాలను రేకెత్తించింది మరియు భారతదేశము నుండి వలస వచ్చిన వారు ముఖ్యంగా శిరామికులు యునైటెడ్ స్టేట్స్లో పొందుతున్న ప్రవర్తన గురించి అతను కలత చెందినాడు బాబా జాల్వాసింగ్ రాసిన ఒక గమనికలు డిసెంబర్ 1912లో అతను ఒరేగాన్ లోని ఆస్ట్రోరియాకు వెళ్లినప్పుడు కర్తార్ సింగ్ ఒక కలప మిల్లులో పనిచేయడం చూశానని పేర్కొన్నాడు గదర్ పార్టీ వ్యవస్థాపకుడైన సోహన్ సింగ్ భక్నా స్వాతంత్ర దేశం కోసం బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా ప్రచారం చేయమని సీన్లు ప్రేరేపించినాడు సోహన్ సింగ్ భక్నా కర్తార్ సింగ్ ను బాబా జెనరల్ అని పిలిచేవాడు అతను అమెరికన్ల నుండి తుపాకీ కాల్చడం మరియు డేటునేటర్లను తయారు చేయడం నేర్చుకున్నారు కర్తార్ సింగ్ విమానాలు నడపడంలో కూడా శిక్షణ తీసుకున్నాడు అతను తరచుగా ఇతర భారతీయులతో మాట్లాడేవాడు వారిలో చాలామంది వలస పాలకులకు మద్దతు ఇచ్చేవారు భారతదేశ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందవలసిన అవసరం గురించి చర్చించేవాడు గద్దర్ పార్టీ మరియు వార్తాపత్రిక 1913 మధ్యలో అమృత్సర్ జిల్లాలోని భక్నా గ్రామానికి చెందిన సిక్కు అయినా సోహన్ సింగ్ అధ్యక్షుడిగా లాల హర్దయాల్ కార్యదర్శిగా గదర్ పార్టీ స్థాపించబడినప్పుడు కర్తార్ సింగ్ తన విశ్వవిద్యాలయ విద్యను మధ్యలోనే ఆపేసి లాల అర్థయాల్ సింగ్ తో కలిసి నివసించడం ప్రారంభించింది గదర్ తిరుగుబాటు అని విప్లవ పత్రికను నడపడంలో ఆయనకు సహాయకుడిగా మారారు ఆయన ఆ పత్రిక యొక్క గురుముఖి సంచికను ముద్రించి బాధ్యతను స్వీకరించినారు దానికోసం ఆయన దేశభక్తి కవిత్వాన్ని రచించి వ్యాసాలు రాసినాడు 1913 జూలై 15న కాలిఫోర్నియాలోని పంజాబీ భారతీయులు సమావేశమైన గద్దర్ పార్టీని విప్లవ పార్టీని ఏర్పాటు చేసినారు సాయిధ పోరాటం ద్వారా భారత దేశంలో బ్రిటిష్ పాలనను అంతం చేయడమే గద్దర్ పార్టీ లక్ష్యం 1913 నవంబర్ 1వ తేదీన గద్దర్ పార్టీ గద్దర్ అనే పత్రికను ముద్రించడం ప్రారంభించింది ఇది పంజాబీ హిందీ ఉర్దూ బెంగాలీ గుజరాతి మరియు ఫక్తు భాషలలో ముద్రించబడింది ఆ పత్రిక ప్రచురణలో కర్తార్ సింగ్ చాలా చురుకుగా పాల్గొన్నారు గద్దర్ ద్వారా ప్రసిద్ధి చెందింది ఇది అన్ని వర్గాల భారతీయులను ఆకర్షించింది ద్రోహం గద్దర్ పార్టీ శ్రేణులలోని పోలీసు ఇన్ఫార్మర్ అయిన తిరుపాల్ సింగ్ ఫిబ్రవరి 19న పెద్ద సంఖ్యలో సభ్యులను అరెస్ట్ చేయించి ప్రణాళికాబద్ధ మైన తిరుగుబాటు గురించి ప్రభుత్వానికి తెలియజేసినాడు ప్రభుత్వం స్థానికులను నిరాయుధులను చేయడంతో తిరుగుబాటు విఫలమైంది విప్లవం విఫలమైన తరువాత అరెస్టు నుండి తప్పించుకున్న సభ్యులు భారతదేశ అని విడిచి వెళ్లాలని నిర్ణయించుకున్నారు హర్నాం సింగ్ తుండి లాట్ జగత్ సింగ్ మరియు ఇతరులను ఆఫ్ఘనిస్తాన్ వెళ్ళమని కోరినారు ఈశ్వర్ సింగ్ను చైనాకు వెళ్ళమని ఆదేశించినారు మరియు అతను ఆ ప్రాంతం వైపు కదిలినాడు, 2 మార్చ్ 1915 రోజున అతను ఇద్దరు స్నేహితులతో తిరిగివచ్చి సర్గాధాలోని చెక్ నెంబర్ 5 కు వెళ్ళినాడు అక్కడ ఒక సైనిక స్థావరం ఉండేది మరియు సైనికుల మధ్య తిరుగుబాటులో ప్రచారం చేయడం ప్రారంభించాడు అరిసాల్దార్ గండాసింగ్ లయల్ పూర్ జిల్లాలోని చెక్ నెంబర్ 5 నుండి కర్తర్ హర్నంసింగ్ తుండి లాట్ మరియు జగత్ సెం లను అరెస్టు చేయించినాడు వారసత్వం భగత్ సింగ్ అతనిచే ప్రేరణ పొందినాడు భగత్ సింగ్ ను అరెస్టు చేసినప్పుడు అతని వద్ద నుండి సరభ ఫోటో ఒకటి లభించింది అతను ఎప్పుడు ఆ ఫోటోను తన జేబులో ఉంచుకునేవాడు చాలా తరచుగా భగత్ సింగ్ నాకు ఆ ఫోటోలు చూపిస్తూ అమ్మ ఇతనే నా హీరో స్నేహితుడు మరియు సహచరులు అని చెప్పేవారు భగత్ సింగ్ తల్లి చెప్పింది విప్లవకారుడి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన భారతీయ పంజాబీ భాషా చిత్రం షాహిద్ కర్తర్ సింగ్ సరఫ 977లో విడుదలైంది ఈరోజు కర్తార్ సింగ్ సారాభా గారి వర్తంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

మా పద్మశాలి పులిబిడ్డ దేవరకొండ విఠల్రావు గారి జయంతి సందర్భంగా అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

దేవరకొండ విఠల్రావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 14 నవంబర్ 1947 రోజున జననము, 28 మే, 2016 రోజున మరణము భారత పార్లమెంటు సభ్యుడు ఇతను 14వ లోక్ సభకు మహబూబ్నగర్ లోక్ సభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యాడు వీరి కుటుంబం డివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించినారు పార్లమెంటు సభ్యుడు అంతకుముందు జితేందర్ రెడ్డి గారు తరువాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు రావు నియోజకవర్గం మహబూబ్నగర్ లోకసభ నియోజకవర్గం వ్యక్తిగత వివరాలు జననము 14 నవంబర్ 1947 రోజున లగచర్ల మండలం వికారాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశ మరణము 28 మే 2016 వయసు 68 సంవత్సరములు మరణ స్థలము హైదరాబాద్ రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి డి నిర్మల సంతానము ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు జననం విద్య విట్టల్ రావు 14 నవంబర్ 1947 రోజున సాయప్ప తిమ్మమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా బొంరాస్పేట్ మండలం లగచర్ల గ్రామంలో జన్మించినాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి ఏ ఎల్ ఎల్ బి చదివినాడు వ్యక్తిగత జీవితం, 7 జూలై 1971 రోజున విట్టల్ రావు నిర్మలతో వివాహం జరిగింది వారికి ఇద్దరు కొడుకులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు రాజకీయ జీవితం విట్టల్ రావు 20 ఏళ్ల పాటు గాంధీ భవన్లో ఉంటూ పిసిసి కోశాధికారిగా పని చేసినాడు 2004లో జరిగిన 14వ లోక్సభ ఎన్నికలలో మహబూబ్నగర్ లోకసభ నియోజకవర్గం నుండి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎల్ కోటి ఎల్లి రెడ్డి పై, 47,904, ఓట్ల మెజారిటీతో గెలుపొందినాడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి సన్నిహితంగా మెలిగినాడు ఎంపీల ఫోరం కన్వీనర్ గా పని చేసినాడు ఎంపీగా పనిచేసిన కాలంలోనే అప్పన్నపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాడు మహబూబ్నగర్లో కొన్నేళ్లుగా మూతపడ్డ బోయినపల్లి రైల్వే గేటును సొంత నిధులతో ప్రారంభించేందుకు కృషి చేసినాడు పద్మశాలి సంఘం రాష్ట్ర నేతగా పనిచేసి పద్మశాలి సంఘాన్ని బలోపేతానికి కృషి చేసినాడు 15వ లోకసభ ఎన్నికల్లో 2008లో జరిగిన ఎన్నికలలో మహబూబ్నగర్ నుండి పోటీ చేసి ప్రస్తుతం సీఎం కేసీఆర్ చేతిలో 18 వేల ఓట్లతో ఓడిపోయినాడు 2014లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాక జిల్లాకు రాకపోకలు తగ్గించినాడు హైదరాబాద్ శివారులో డివిఆర్ పేరుతో విద్యాసంస్థలు నడిపినాడు నిర్వహించిన పదవులు పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యుడు ప్రత్యేక అధికారుల కమిటీ సభ్యులు అంచనాల కమిటీ ఆర్థిక కమిటీ సభ్యుడు ఏడుసార్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆఫీస్ బేరర్ గా ట్రేడ్ యూనియన్ కార్యకర్తగా పనిచేసినడు మరణము విట్టల్ రావు ఊపిరితిత్తుల వ్యాధి కారణంగా తన ,60 వ ఏట 28 మే 2016 రోజున కన్నుమూసినాడు ఈరోజు దేవరకొండ విట్టల్ రావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం దేవరకొండ విట్టల్ రావు గారు మా పద్మశాలి సమాజంలో మా నేత సమాజంలో మా చేనేత సమాజంలో ఎంతో పేరుగాంచి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయంలో వారికి సన్నిహితులుగా ఉంటూ మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యునిగా ఎనలేని సేవలు అందించి ఆయన సేవలను ఇప్పటికీ మహబూబ్నగర్ జిల్లాలో బీసీ బీసీ సమాజం ఎస్సీ ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలు మా దేవరకొండ విఠల్రావు గారిని జ్ఞాపకం చేసుకుంటూ ఉంటారు మరియు మా పద్మశాలి సమాజంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన మా పద్మశాలి ముద్దుబిడ్డ మా చేనేత బిడ్డ మా నేత బిడ్డ మా జాతి బిడ్డ దేవరకొండ విఠల్రావు గారికి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు స్వాతంత్రం సిద్ధించిన తొలినాళ్లలో 1952లో అప్పుడు మా పద్మశాలి సమాజం నుండి పెద్దలు గౌరవనీయులు కొండ లక్ష్మణ్ బాపూజీ గారు మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై వ్యక్తి మరియు వారితోపాటు పెండెం వాసుదేవరావు గారు గంగుల భూమయ్య గారు వీరు ముగ్గురు మొట్టమొదటిసారి శాసనసభలో వారి గళాన్ని కళాని వినిపించిన గొప్ప నాయకులు మా పద్మశాలి ముద్దుబిడ్డలు వారు ముగ్గురు శాసనసభను గడగడ లాడించి బీసీలకు రావలసిన హక్కుల కోసం మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆదివాసీలకు అట్టడుగు వర్గాలకు అందరికీ సమ న్యాయం కోసం మరియు పద్మశాలి సమాజం కోసం మా నేత సమాజం కోసం మా చేనేత సమాజం కోసం మరియు మా కొండ లక్ష్మణ్ బాపూజీ గారు వారి %సేవలను భారతదేశ స్థాయిలో అందించడం జరిగింది వారు మా పద్మశాలి సమాజానికే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు మరియు ఆదివాసి వర్గాలకు అట్టడుగు వర్గాలకు అందరికి సేవలు చేసిన మా కొండ తెలుపుతున్నాను మరియు వారితో పాటు మా కాక గారు పెండెం వాసుదేవరావు గారు వారు నాకు అనగా కర్నాటి మనోహర్ గారికి వరుస అవుతారు ఆయన స్వస్థలం భువనగిరి మరియు వారితో పాటు గంగుల భూమయ్య వారు కూడా మొట్టమొదటిసారి మనకు స్వాతంత్రం సిద్ధించిన తొలినాళ్లలో వీరు ముగ్గురు



శాసనసభలో వారి గలాన్ని వారి కలాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించి శాసనసభను గడగడలాడించి మనకు రావలసిన మనము పొందవలసిన హక్కుల కోసం కొట్లాడిన గొప్ప వీరులు మరి వీరితో పాటు, స్వర్గీయులు మాజీ పార్లమెంటు సభ్యులు దేవరకొండ విఠల్రావు గారు మరియు మాజీ శాసనసభ్యులు మహబూబ్నగర్ స్థానిక శాసనసభ్యులు స్వర్గీయ పులి వీరన్న గారు మరియు వీరితోపాటు రాజ్యసభ సభ్యులు రూమాండ్ల రామచంద్రయ్య గారు మరియు పాత నగరం ఓల్డ్ సిటీ టైగర్ ఏలే నరేంద్ర గారు వీరందరూ కూడా మా పద్మశాలి సమాజంలో మా నేత సమాజంలో మా చేనేత సమాజంలో వారి యొక్క హాయంలో ప్రభుత్వాన్ని నిలదీసి గడగడలాడించిన మా పద్మశాలి ముద్దుబిడ్డలకు పాదాభివందనాలు తెలుపుతూ ఈరోజు స్వర్గీయులు దేవరకొండ విఠల్రావు గారి జయంతి సందర్భంగా వారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ స్వర్గస్తులు పెద్దలు అందరికీ మా పద్మశాలి సమాజం తరపున మా నేత సమాజం తరపున మా చేనేత సమాజం తరపున స్వర్గస్తులు అందరూ పెద్దలకు నేను తల వంచి నమస్సుమాంజలు తెలియజేస్తూ అందరికీ పాదాభివందనాలు తెలుపుతూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత











-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 96 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54, ఇతర శాఖలకు సంబంధించి 42 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

భూషణరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి

జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ శ్రీనివాస్ గౌడ్

ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా భూషణరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి (రాజూశీతీం ఖఱం) పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీ (జఔజ) ఏర్పాటు చేయడం జరిగింది. భూషణరావుపేట గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా ప్రకటించేందుకు అవసరమైన ప్రాథమిక కార్యాచరణను ప్రారంభించాలని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల (రాన+) సభ్యులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ణజూఖ యూనిట్, సఖి కేంద్రం, చైల్డ్‌లైన్ బృందం, , పోలీస్ శాఖ అధికారులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. షేర్ జె ఆర్ సి కో ఆర్డినేటర్ భూమేష్ టీం మౌనిక లత, నీరజ, జ్యోతి పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నిర్మూలన, బాలల విద్య, ఆరోగ్యం మరియు క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది. బాల్యవివాహాల నివారణలో ప్రతి ఒక్కరూ



బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో బాల్యవివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల భవిష్యత్తుకు భరోసా కల్పించడం, వారి హక్కులను కాపాడటం, బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా తన కార్యక్రమాలను కొనసాగిస్తోంది.

ప్రభుత్వ వైద్య కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి

నవంబర్:16 సంగారెడ్డి: సంగారెడ్డిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన మాదకద్రవ్యాల అవగాహన మరియు ఆరోగ్య సంక్షేమ మార్గదర్శక పథకం గురించి విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం, మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాల్సిన ఆవశ్యకత, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ సేవలు, పునరావాస మార్గాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ర్యాగింగ్ నిషేధ చట్టం, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, అంతర్జాల నేరాలు మరియు వాటికి సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వివరించారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహభావంతో మెలగాలని సూచించారు. బాలబాలికలకు చట్టం ద్వారా కల్పించబడిన రక్షణ, వారిపై జరిగే లైంగిక వేధింపులకు సంబంధించిన నేరాలు, బాధిత పిల్లలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణ, న్యాయ సహాయం గురించి వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న అంతర్జాల నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, వ్యక్తిగత సమాచార భద్రత, సైబర్ నేరాల బారిన పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తమ హక్కులు, బాధ్యతలను గుర్తించి బాధ్యతాయుతమైన పౌరులుగా కార్యదర్శి సూచించారు. చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ స

కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఇంకా రెండేళ్లే గడువు

మూడేళ్లు గడిచినా పూర్తిస్థాయిలో అమలుకాని హామీలు.. పెండింగ్‌లో ఉన్న పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి

నవంబర్: 16 సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన పింఛన్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఇప్పటికైనా అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల తర్వాత కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొంటూ, ఇంకా పెండింగ్‌లో ఉన్న పింఛన్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు అందక ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఎప్పుడు అందిస్తుందని ప్రశ్నించారు. కేవలం చెక్కుల పంపిణీకే పరిమితం కాకుండా, హామీ ఇచ్చిన తులం బంగారం పథకాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందించాలని కోరారు.

చట్ పూజ--- సీత రామాంజనేయ జగదిరిగుట్ట ఆలయాలలో పూజల ముఖ్య గౌరవ అతిథులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్.



మహా న్ న్యూస్ నవంబర్ 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం:.. జగదీర్ గుట్ట, బీహార్ బస్తి, రింగ్ బస్తి, మైసమ్మ నగర్, మగ్దూం నగర్ లోని శ్రీ శివ సీతారామాంజనేయ ఆలయములో ఈరోజు కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగన్ పిలుపుమేరకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కన్నస్వామి గార్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామివారిని అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా జగదిరిగుట్టకు అనుబంధం గా ఉన్న వివిధ బస్తీల ప్రాంత నివాసితుల ఆచారం ప్రకారము దేవతల చట్ పూజలో పాల్గొని మాజీ కార్పొరేటర్ కొలకల జగన్ చట్ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు బి ఆర్ ఎస్ కొలుకుల జైహింద్, సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, మల్లేష్ గౌడ్, వేణు యాదవ్ యాదగిరి వెంకటేష్ ముఖేష్ సింగ్ సూరజ్ కుమార్ రాజు కుమార్ సలోస్ పటేల్ ధర్మేందర్ జగదీష్ పాల్ రాజేష్ చందర్ రితీష్ రాకేష్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణ లో 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన భారీ నందీశ్వర విగ్రహ శిలా పనులను ప్రారంభించిన జగ్గారెడ్డి,నిర్మల

684 టన్నుల భారీ ఏకశిలతో సువర్ణ శృంగ నందీశ్వర స్వామి విగ్రహ నిర్మాణం

ఈ మహాక్రతువులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పులుపినిచ్చిన జగ్గారెడ్డి

మహేశ్వర శర్మ సిద్ధాంతి చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమం లో అందరూ భాగస్వాములు అవ్వండి

ఆర్థికంగా ఎవరికి తోచిన సహాయం వారి చేసి ఈ మహా క్రతువు లో భాగం కండి

నేనూ నావంతుగా ఈ కార్యక్రమం లో భాగం అవుతా ప్రభుత్వ నిధులతో అభివృద్ధికి కృషి చేస్తా -జగ్గారెడ్డి

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :16

సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మరో అపూర్వ ఆధ్యాత్మిక నిర్మాణానికి వేదికగా నిలుస్తోంది. విద్యాపీఠం ప్రాంగణంలో నిర్మితమవుతున్న అరుదైన శ్రీ కైలాస ప్రస్తార మహామేరులో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్దదిగా పేర్కొంటున్న సువర్ణ శృంగ నందీశ్వర స్వామి ఏకశిలా విగ్రహ నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మల పాల్గొన్నారు. భారీ ఏకశిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నందీశ్వర స్వామి విగ్రహ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ విగ్రహ నిర్మాణం కోసం సంగారెడ్డి సమీపంలోని ఎర్రనూర్ గుట్టల నుంచి 684 టన్నుల బరువున్న భారీ ఏకశిలను సేకరించారు. 32 అడుగుల పొడవు, 19.5 అడుగుల ఎత్తు, 14 అడుగుల వెడల్పు కలిగిన ఈ అరుదైన శిలతో భారీ నందీశ్వర స్వామి విగ్రహాన్ని రూపొందించనున్నారు. ఈ ఏకశిలను 284 చక్రాలు కలిగిన ప్రత్యేక భారీ వాహనం ద్వారా త్వరలో ఫసల్‌వాది విద్యాపీఠానికి తరలించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి చేపట్టిన ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం సంగారెడ్డి ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. ప్రత్యేక గుర్తింపు పొందేలా ఇంతటి భారీ నందీశ్వర స్వామి విగ్రహాన్ని నిర్మించాలనే సంకల్పం అభినందనీయమన్నారు. ఈ మహాక్రతువు వెనుక మహేశ్వర శర్మ సిద్ధాంతి కృషి, పట్టుదల, ఆధ్యాత్మిక సంకల్పం ఉన్నాయని ప్రశంసించారు. ఈ మహాక్రతువులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఇంతటి గొప్ప ఆధ్యాత్మిక నిర్మాణం పూర్తికావాలంటే అందరి సహకారం అవసరమన్నారు. ఆర్థికంగా ఎవరికి తోచినంత వారు సహాయం అందించి ఈ మహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రజలు, భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ఆధ్యాత్మిక కార్యసాధనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తాను కూడా వ్యక్తిగతంగా ఈ మహాక్రతువులో భాగస్వామినవుతానని జగ్గారెడ్డి ప్రకటించారు. మహేశ్వర శర్మ సిద్ధాంతి చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. ఇంతటి విశిష్టమైన ఆధ్యాత్మిక నిర్మాణం పూర్తయితే ఫసల్‌వాది దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని జగ్గారెడ్డి ఆకాంక్షించారు. అంతకుముందు విద్యాపీఠ వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి నందీశ్వర స్వామి విగ్రహ నిర్మాణ విశిష్టతను, శ్రీ కైలాస ప్రస్తార మహామేరు ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. ఇంతటి భారీ ఏకశిలను గుర్తించి, దానితో నందీశ్వర





స్వామి విగ్రహాన్ని నిర్మించేందుకు సంకల్పించడం అరుదైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, పలువురు కాంగ్రెస్ నాయకులు, విద్యాపీఠ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ

కర్నాటి మనోహర్



నారా రామ్మూర్తి నాయుడు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 1952 మరణము 16 నవంబర్ 20 24 రోజున భారతదేశ రాజకీయ నాయకుడు ఆయన 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గమునకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పని చేసినాడు ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు తమ్ముడు రామ్మూర్తి నాయుడు కొడుకు నారా రోహిత్ తెలుగు సినిమా నటుడు నారా రామ్మూర్తి నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు పదవీకాలం 1994 నుండి 1999 వరకు వ్యక్తిగత వివరాలు జననము 1952 నారావారిపల్లె మద్రాసు రాష్ట్రం భారతదేశంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భారతదేశ మరణము 16 నవంబర్ 20 24 రోజున మరణ స్థలం హైదరాబాద్ జాతీయత భారతీయుడు రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ తల్లిదండ్రులు నారా ఖర్జూర నాయుడు అమ్మమ్మ జీవిత భాగస్వామి ఇందిరా బంధువులు నారా చంద్రబాబునాయుడు సోదరుడు సంతానం నారా రోహిత్ గిరీష్ నివాసము చంద్రగిరి ఆంధ్రప్రదేశ్ మరణము 72 ఏళ్ల నారా రామమూర్తి నాయుడు గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్లోని గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ 16 నవంబర్ 20 24 రోజున మరణించినాడు ఆయనకు భార్య అయింది రా కుమారులు నారా రోహిత్ గిరీష్ ఉన్నారు ఈరోజు నారా రామ్మూర్తి నాయుడు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు మరియు బిసి ఐఏఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఎస్ఐఆర్‌పై ఈసీని నిలదీసేందుకు అనుమతించండి!

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇండియా కూటమి విపక్ష నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈసీ నిర్ణయాలు, ఓటర్ల తొలగింపు ప్రక్రియ, ఆన్‌లైన్ ఓటరు నమోదు వ్యవస్థల్లో చేసిన మార్పులపై సమాధానాలు కోరుతూ 48 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని న్యాయస్థానానికి సమర్పించారు. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న విధానాలు, వాటికి సంబంధించిన అధికారిక రికార్డులపై స్పష్టత ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు.

సీఈసీ ఏకపక్షంగా నిర్ణయించారా?

దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ అమలుకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘం సమిష్టిగా తీసుకుందా? లేక ఇతర ఎన్నికల కమిషనర్ల అంగీకారం లేకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశాన్ని విపక్ష నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. ఈ ప్రక్రియకు అనుమతిస్తూ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన అధికారిక రికార్డులు, సమావేశాల వివరాలను వెల్లడించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్ణయాధికారాన్ని ఏ విధంగా వినియోగించిందనే అంశంపై వివరణ అవసరమని పేర్కొన్నారు.

ఓట్ల తొలగింపుపై సమాధానాలివ్వాలి

ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలపై కూడా విపక్ష నేతలు ప్రశ్నలు లేవనెత్తారు. ఓటర్ల పేర్ల తొలగింపునకు అనుసరిస్తున్న విధానం, దానికి సంబంధించిన నిబంధనలు, అధికారుల బాధ్యతలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నుంచి ఈ అంశాలకు సంబంధించిన సమాధానాలు కోరేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓటర్ల హక్కులకు సంబంధించిన ప్రక్రియలో పారదర్శకత ఉండాలని అభిప్రాయపడ్డారు.

ఫారం-6లో మార్పులపై అభ్యంతరాలు

కొత్త ఓటరు నమోదుకు ఉపయోగించే ఆన్‌లైన్ ఫారం-6లో చేసిన మార్పులు, ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈసీఐనెట్, ఈఆర్‌వోనెట్ వ్యవస్థల పనితీరుపైనా విపక్ష నేతలు ప్రశ్నలు సంధించారు. ఈ డేటాబేస్‌లు కేంద్రీకృతంగా ఉండటంతో పాటు వాటి నిర్వహణలో పారదర్శకత లోపించిందని వారు ఆరోపించారు. ఎన్నికల సంఘం పోర్టల్‌లో ఎప్పటికప్పుడు చేసిన అప్‌డేట్లు, మార్పుల వివరాలు, వాటిని అమలు చేసిన అధికారుల సమాచారాన్ని అందించాలని కోరారు.

ఈసీ వాదన మరోలా..

మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి తాము తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే జరిగాయని ఎన్నికల సంఘం ఇప్పటికే సుప్రీంకోర్టుకు తెలిపింది. చట్ట నిబంధనలకు అనుగుణంగానే ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టామని వివరించింది. ఫారం-6లో ఎలాంటి మార్పులు చేయలేదని కూడా స్పష్టం చేసింది. దీంతో ఎన్నికల సంఘం వాదనలకు, విపక్ష నేతలు లేవనెత్తుతున్న సందేహాలకు మధ్య వివాదం కొనసాగుతోంది.

17న సుప్రీంకోర్టులో కీలక విచారణ

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారంగా ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆరోపిస్తూ రాహుల్ గాంధీ సహా 12 మంది విపక్ష నేతలు గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ప్రస్తుతం విచారణలో ఉన్నాయి. ఈ కేసులపై నవంబర్ 17న సుప్రీంకోర్టు మరోసారి విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో 48 ప్రశ్నలతో కూడిన తాజా ప్రశ్నావళి ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సంఘం నిర్ణయాల ప్రక్రియ, ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై న్యాయస్థానం విచారణలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

ఇంధన ధరల సెగ..

టోకు ద్రవ్యోల్బణం 12.29 శాతానికి!

న్యూఢిల్లీ, నవంబర్ 16: దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం మరోసారి భారీగా పెరిగింది. ఇంధనం, ముడి చమురు, విద్యుత్ ధరలు ఎగబాకడంతో అక్టోబరు నెలలో హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ఆధారిత ద్రవ్యోల్బణం 12.29 శాతానికి చేరింది. సెప్టెంబరులో నమోదైన 11.39 శాతంతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. వరుసగా మూడో నెల కూడా టోకు ధరల ద్రవ్యోల్బణం పెరగడం ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సోమవారం గణాంకాలను విడుదల చేసింది.

ఇంధనం, విద్యుత్ ధరలే ప్రధాన కారణం

అక్టోబరులో ఇంధనం, విద్యుత్ విభాగంలో ద్రవ్యోల్బణం 32.84 శాతానికి చేరింది. సెప్టెంబరులో ఇది 25.85 శాతంగా ఉంది. ముడి చమురు, సహజ వాయువు, మినరల్ ఆయిల్స్ ధరలు పెరగడం ఈ పరిణామానికి ప్రధాన కారణంగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్లో మార్పులు దేశీయ ఇంధన వ్యయాలపై ప్రభావం

పెద్దలు మా పద్మశాలి మార్గదర్శకులు పద్మశాలి సమాజం కోసం ప్రతినిత్యం పరితపిస్తున్న

అన్నగారు కర్నాటి మనోహర్ గారిని వారి స్వగృహం మహేశ్వరంలో కలిసిన మా నాగోలు పద్మశాలి సంఘం

ఈరోజు గౌరవ పెద్దలు పద్మశాలి సమాజం కోసం నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం ప్రతి దినము అనుదినము అనుక్షణం ప్రతిదినము ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం ఆదివాసీల కోసం అట్టడుగు వర్గాల కోసం 24/7 సేవలందిస్తున్న మా అన్నగారు కురవృద్ధులు పిలిస్తే పలికే మనోహర్ అన్న గారిని ఈరోజు వారి స్వగృహం మహేశ్వరంలోని కర్నాటి కళా కాంప్లెక్స్ లో అన్నగారిని మరియు వారి ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ ను కలవడం జరిగింది. విషయం ఏమనగా మా నాగోలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రెండవ కార్తిక మాస పద్మశాలి వన మహోత్సవ ఆత్మీయ సదస్సుకు 2026 సంవత్సరానికి అన్న గారిని ఆహ్వానించడం జరిగింది మరియు అన్నగారు సానుకూలంగా స్పందిస్తూ వారు వస్తాను అని చెప్పడం జరిగింది మరియు అన్నగారు సానుకూలంగా స్పందించినందుకు మా నాగోల్ పద్మశాలి సంఘం తరపున అన్నగారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ నాగోల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా మరియు వనభోజన నిర్వాహకుడిగా మరియు నాగోల్ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా కొండ బత్తుల శ్రీనివాస్ గారిని అన్నగారితో కలవడం జరిగింది అన్నగారు గొప్ప మనస్సు చాటించి వారు సానుకూలంగా స్పందించి మా ఆహ్వానాన్ని మన్నించి నాగోల్ పద్మశాలి సంఘం తరపున రెండవ కార్తీక మాస పద్మశాలి వన మహోత్సవ ఆత్మీయ సమ్మేళనానికి వారు వస్తున్నందుకు అన్నగారికి మరియు అన్నగారి కుటుంబ సభ్యులకు అన్నగారి ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ గారికి ఆహ్వానం పలుకుతూ తేదీ, 29,11,2026, ఆదివారం రోజున ఉదయం 10:00 నుండి సాయంత్రం ,5,00, గంటల వరకు కార్తీక మాస పద్మశాలి వన మహోత్సవ ఆత్మీయ సదస్సు నిర్వహించుటకు మా కమిటీ తీర్మానించినది ఈ కార్యక్రమంలో పద్మశాలి ప్రముఖులకు సన్మానించబడుతుంది మరియు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడును కావున మన పద్మశాలి కుల బాంధవులందరూ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమమునకు సకాలంలో వచ్చేసి మా ఆదిత్వము స్వీకరించి కార్యక్రమమును విజయవంతంగా చేయగలరని కోరుకుంటూ నాగోల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మీ అందరికీ సేవకుడిగా సేవలందిస్తున్న కొండ బత్తుల శ్రీనివాస్ అధ్యక్షుడు నాగోల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మరియు మా సంఘ సభ్యులు వడ్డేపల్లి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి నాగోల్ పద్మశాలి సంఘం ఏ శ్యాంసుందర్ కార్యదర్శి వనమాల ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూల నాగరాజు వైస్ ప్రెసిడెంట్ పులిపాటి వెంకటరమణ ఉపాధ్యక్షులు నాగోల్ పద్మశాలి సంఘం తరపున మేమందరము అన్నగారిని కలవడం జరిగింది అన్నగారికి శాలువాతో ఘనంగా సన్మానించి అన్నగారి అనుమతిని కోరడం జరిగింది అన్నగారు మరియు వారి యొక్క ఏకైక కుమారుడు వీరిద్దరు కూడా మా నాగోల్ పద్మశాలి సంఘం నిర్వహిస్తున్న రెండవ కార్తీక మాస పద్మశాలి వన మహోత్సవ ఆత్మీయ సదస్సుకు రావడానికి వారు మా ఆహ్వానాన్ని మన్నించి వస్తున్నందుకు మరియు అన్నగారితో పాటు మాజీ ఐఏఎస్ మరియు బీసీ మేధావుల ఫోరం చైర్పర్సన్ చిరంజీవి గారు రావడం జరుగుతుంది. చిరంజీవి గారితో పాటు పెద్దలు కర్నాటి మనోహర్ అన్నగారు



రావడం వీరిద్దరూ రావడం మా నాగోల్ పద్మశాలి సంఘానికి కొండంత అండగా నిలుస్తున్న కర్నాటి మనోహర్ అన్నగారు మరియు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మా సంఘానికి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తావని ఆశిస్తూ నాగోల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిని మరియు ఈ కార్తీక మాస వన మహోత్సవ ఆత్మీయ సదస్సును నిర్వహిస్తున్న మా నాగోల్ పద్మశాలి సంఘం తరపున అన్నగారికి మరియు చిరంజీవి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ నాగోల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొండ బత్తుల శ్రీనివాస్ వడ్డేపల్లి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ఏ శ్యాంసుందర్ కార్యదర్శి వనమాల ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూల నాగరాజు వైస్ ప్రెసిడెంట్ పులిపాటి వెంకటరమణ మేమందరము మహేశ్వరం వెళ్లి అన్నగారి స్వగృహంలో కలిసి అన్నగారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది మరియు అన్నగారికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్లు నాగోలు పద్మశాలి సంఘం ఆహ్వాన కమిటీ

కుటుంబంపై ప్రచారమైన అసత్యాలకు నా ఆత్మకథే సమాధానం!

న్యూఢిల్లీ: తన కుటుంబం గురించి ఎన్నో అవాస్తవాలు, కల్పిత కథనాలు ప్రచారంలోకి వచ్చాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. తన అత్త ఇందిరా గాంధీ, భర్త రాజీవ్ గాంధీ, కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీతో పాటు తన వ్యక్తిగత జీవితం గురించి కూడా అనేక అసత్య ప్రచారాలు జరిగాయని పేర్కొన్నారు. ఇలాంటి కథనాలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలనే ఉద్దేశంతోనే తన ఆత్మకథ రాయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. సోమవారం దిల్లీలో తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

కుటుంబ జీవితంలోని ఎన్నో తెలియని విషయాలు

తన జీవితంలో ఎదురైన అనుభవాలు, కుటుంబంతో అనుబంధం, రాజకీయ ప్రయాణం, వ్యక్తిగత జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు సోనియా గాంధీ తెలిపారు. తన కుటుంబం గురించి ప్రజల్లో అనేక రకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయని, వాటిలో చాలా వరకు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని అన్నారు. తనకు తెలిసిన నిజాలను, తాను స్వయంగా అనుభవించిన విషయాలను ప్రజలతో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు వివరించారు.

రాహుల్, ప్రియాంక సమక్షంలో ఆవిష్కరణ



దిల్లీలోని ఐటీసీ మౌర్య హోటల్‌లో సోనియా గాంధీ ఆత్మకథ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోనియా కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమక్షంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఇండియా కూటమి నేతల సందడి

ఈ కార్యక్రమానికి ఇండియా కూటమికి చెందిన పలువురు ప్రముఖ నేతలు హాజరయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ నేత సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు. అలాగే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సహా పలువురు రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు.

రాజకీయాల వెనుక వ్యక్తిగత ప్రయాణం

సోనియా గాంధీ ఆత్మకథలో ఆమె వ్యక్తిగత జీవితం, రాజీవ్ గాంధీతో పరిచయం, వివాహం, నెహ్రూ-గాంధీ కుటుంబం తో అనుబంధం, రాజకీయాల్లోకి ప్రవేశం, కాంగ్రెస్ నాయకత్వ బాధ్యతలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. కుటుంబంలో ఎదురైన విషాదాలు, రాజకీయ జీవితంలో ఎదురైన సవాళ్లు, ప్రజా జీవితంలో తన అనుభవాలను కూడా ఈ రచన ద్వారా పాఠకులకు పరిచయం చేయనున్నారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక పరిణామాలకు సాక్షిగా నిలిచిన సోనియా గాంధీ తన జీవితాన్ని స్వయంగా అక్షరబద్ధం చేయడం ఈ పుస్తకానికి ప్రత్యేకతగా నిలుస్తోంది. కుటుంబం, రాజకీయాలు, వ్యక్తిగత అనుభవాల సమ్మేళనంగా వెలువడిన ఈ ఆత్మకథపై రాజకీయ, సాహిత్య వర్గాల్లో ఆసక్తి నెలకొంది.